RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ శనివారం 28.02.2026 సంపుటి : 03 సంచిక : 84 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Saturday 28.02.2026 Volume: 03 Issue 84 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## ఉద్యోగుల బిల్లులకు 745 కోట్లు విడుదల

పంచాయతీలకు రూ.389 కోట్లు..

నిధులు విడుదల చేసిన ఆర్థిక శాఖ



4లో..

విద్యా కమిషన్ సిఫారసులపై

## ఉపాధ్యాయుల భగ్గు

వాటి అమలుకు ముందు మాతో చర్చించాలి

కొన్ని అంశాలు అభ్యంతరకరంగా ఉన్నాయి

సమగ్రంగా అధ్యయనం చేయలేదన్న సంఘాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 27 :** తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సమర్పించిన విద్యావిధాన పత్రం-2026ను అమలు చేసే ముందు ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చించాలని వివిధ సంఘాలు డిమాండ్ చేశాయి. 'కమిషన్ సిఫారసుల్లో కొన్ని ప్రభుత్వ విద్యారంగానికి మేలు చేసే విధంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులకు సంబంధించిన సిఫారసుల విషయంలో చాలా అభ్యంతరకరంగా ఉన్నాయి. ఇవి ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయి. ఇలాంటి సిఫారసుల విషయంలో విద్యాకమిషన్ చైర్మన్ పునరాలోచించుకోవాలి' అని టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇతర వృత్తుల కంటే ఎక్కువ వేతనాలు ఉండాలని జాతీయ విద్యాకమి షన్(కొఠారి కమిషన్) సూచనలకు విరుద్ధంగా ఈ సిఫారసులు ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల వేతనాలు తగ్గించడం, అప్రెంటిస్ విధానం అమలు చేయడం వంటి సిఫారసులు ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. ఈ సిఫారసులతో మేలు జరిగేదేమీలేదని, ప్రభుత్వ చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుందని వారు తెలిపారు. ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువ అని, వీటిని తగ్గించాలని సిఫారసు చేయడాన్ని పీఆర్‌టీయూటీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పులగం దామోదర్‌రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా అర్హతల ద్వారా అనడం అర్థరహితమని తెలిపారు. ఇక విద్యా కమిషన్ నివేదిక నేలవి డిచి సాము చేసినట్లుగా ఉందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్ష, కార్య దర్శులు చింతకుంట జగదీశ్, ములకనూరి శంకర్‌లు అభిప్రాయపడ్డారు. ఉపా ధ్యాయులగౌరవాన్ని దెబ్బతీసేలా విద్యావిధాన నివేదిక ఉందని తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వొడ్నాల రాజశేఖర్, తెల్కలపల్లి వెంకటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇది ప్రభుత్వం కాదు..

## రియల్ ఎస్టేట్ కంపెనీ

వాళ్లు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు : కేటీఆర్



3లో..

ఆధారాల్లేవ్..

# అభూతకల్పనే

ఢిల్లీ లిక్కర్ కేసు కేజ్రీవాల్‌కు

# క్లీన్ చిట్




5లో..

- కవితతో సహా 23 మంది నిందితులను విముక్తులను చేసిన రౌస్ అవెన్యూ కోర్టు
- దిగువ కోర్టు తీర్పుపై హైకోర్టులో సీబీఐ పిటిషన్
- మోదీ, హోం మంత్రి అమిత్‌షా కుట్ర
- ఢిల్లీలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి
- పదికి పైగా సీట్లను బీజేపీ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సవాల్

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.



### బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేస్తారా?

ఎన్నికల్లో పార్టీ ఓడింది అహంకారం వల్లే

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేస్తారా ? అంటూ తన సోదరుడు కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ శ్రేణులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. అహంకారం వల్లే అ సెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని, ఈ విష యాన్ని పార్టీ సమావేశాల్లో చర్చించలేదా ? అం టూ ఆమె ప్రశ్నించారు. మద్యం కుంభ కోణం కేసులో కోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. తాను రెండు నెలల్లో కొత్తపార్టీ పెట్టబోతున్నానని, ఈ సమయంలో కోర్టు ఇచ్చిన సానుకూల తీర్పును దేవుడి ఆశీర్వాదంగా భావిస్తున్నానని కవిత తెలిపారు.

## డీఎంకేలో చేరిన పన్నీర్ సెల్వం



**చెన్నై, ఫిబ్రవరి 27 :** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే బహిష్కృత నేత ఓ పన్నీర్‌సెల్వం శుక్రవారం అధికార డీఎంకే పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన ఈ చేరిక తమిళనాడు రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు.మాజీ సీఎం, ఏఐఏడీఎంకే చీఫ్ జయలలిత విధేయుడైన పన్నీర్‌సెల్వంను ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆహ్వానించి అధికారికంగా తమ పార్టీలో చేర్చుకున్నారు. ఏఐడీఎంకే నేత ఈ పళనిస్వామి అహంకార వైఖరి కారణంగా ఆ పార్టీ ఎన్నికల్లో గెలువలేని స్థితిలో ఉందని పన్నీర్‌సెల్వం ఈ సందర్భంగా పేర్కొన్నారు. అతను నిరంకుశ విధానాలతో పార్టీని నడుపుతున్నారని ఆరోపించారు.

రేసు రసవత్తరం..

## న్యూజిలాండ్‌కు షాకిచ్చిన ఇంగ్లండ్

### ఉత్కంఠ పోరులో కివీస్ ఓటమి పోటీలోనే పాక్!

**కొలంబో:** టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్-1 మాదిరిగానే గ్రూప్-2లోనూ సెమీస్ రేసు రసవత్తరంగా మారింది. ఇంగ్లండ్‌తో కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌కు అనూహ్య షాక్ తగిలింది. అభిమానులను అలరించిన మరో 'లో స్కోరింగ్ థ్రిల్లర్'లో ఇంగ్లండ్‌దే పైచేయి అయింది. బ్రూక్ సేన.. 4 వికెట్ల తేడాతో కివీస్‌ను చిత్తు చేసి సెమీస్ రేసును ఉత్కంఠగా మార్చింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 160 పరుగుల ఛేదనను ఆ జట్టు 19.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. టామ్ బ్యాంటన్ (24 బంతుల్లో 33, 3 ఫోర్లు, 1 సిక్స్), 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' విల్ జాక్స్ (18 బంతుల్లో 32 నాటౌట్, 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. ఇంగ్లిష్ బౌలర్లు కట్టడి చేయడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 రన్స్ చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (28 బంతుల్లో 39, 4 ఫోర్లు, 1 సిక్స్), టిమ్ సీఫర్ట్ (25 బంతుల్లో 35, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు.ఛేదనలో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కూడా తడబాటుకు గురైంది. హెన్రీ తొలి ఓవర్లోనే సాల్ట్ (2)ను బోల్తా కొట్టించగా ఫెర్గూసన్.. ఫామ్‌లో లేని బట్లర్‌ను డకౌట్ చేశాడు. ఈ క్రమంలో గత మ్యాచ్ శతక హీరో కెప్టెన్ హ్యారీ బ్రూక్ (24 బంతుల్లో 26, 3 ఫోర్లు, 1 సిక్స్) కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. బెతెల్ (16 బంతుల్లో 21, 4 ఫోర్లు)తో కలిసి మూడో వికెట్‌కు 48 రన్స్ జతచేశాడు. అయితే 8వ ఓవర్లో బౌలింగ్‌కు వచ్చిన ఫిలిప్స్.. బ్రూక్‌ను వెనక్కి పంపగా రచిన్ ఓవర్లో బెతెల్ పెవిలియన్ చేరాడు.కానీ కరన్, బ్యాంటన్ ఇంగ్లండ్‌ను ఆదుకున్నారు. ఐదో వికెట్‌కు ఈ జోడీ 42 రన్స్ జోడించి ఆ జట్టును పోటీలోకి తెచ్చింది. కానీ డ్రింక్స్ విరామం తర్వాత రచిన్ వరుస ఓవర్లలో కరన్, బ్యాంటన్‌నూ ఔట్ చేసినా కివీస్‌కు ఆ ఆనందం ఎక్కువసేపు దక్కలేదు. ఫిలిప్స్ ఓవర్లో జాక్స్.. 6, 4, 4తో 22



రన్స్ రాబట్టడంతో మ్యాచ్ ఇంగ్లండ్ వైపు మళ్లింది. ఆఖరి రెండు ఓవర్లలో ఆ జట్టు విజయానికి 21 పరుగులు అవసరమవగా శాంట్నర్ 19వ ఓవరో నూ 16 రన్స్ వచ్చాయి. చివరి ఓవర్లో జాక్స్ బౌండరీ కొట్టి లాంఛనాన్ని పూర్తి చేశాడు.

# దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలు

**జనోదయ,హనుమకొండ:**

తెలంగాణ రాష్ట్రంలో దళితుల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రెండవ రాష్ట్ర మహాసభలను 2026 ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించనుందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ తెలిపారు.డి హెచ్ పి ఎస్ హనుమకొండ, వరంగల్ జిల్లాల సంయుక్త సమావేశం నిమ్మల మనోహార్ అధ్యక్షతన సమావేశం సీపీఐ జిల్లా జిల్లా కార్యాలయము బాలసముద్రంలో జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరై మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రూపుదిద్దుకుంది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, రాజ్యాంగ పునాదులుగా ప్రతిపాదించారు. అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రాజ్యాంగ సంస్థలు బలహీనపరచబడుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. దళితులపై దాడులు, కులవివక్ష, భూమి సమస్యలు, విద్యా హక్కుల వంటి ఘటనలు రాజ్యాంగ ఆత్మకు విరుద్ధంగా జరుగుతున్నాయి. రాజ్యాంగ పరిరక్షణ కేవలం న్యాయపరమైన అంశం కాదు; అది సామాజిక ఉద్యమం. దళితులపై జరిగే ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడటమే రాజ్యాంగ పరిరక్షణకు కోసం. ఈ మహాసభల్లో రాజ్యాంగ రక్షణకు రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడుతుంది.సామాజిక న్యాయం అంటే వనరుల సమాన పంపిణీ, విద్య--ఉపాధిలో సమాన భాగస్వామ్యం, గౌరవప్రద జీవన హక్కు. ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై అగ్రకుల పెత్తందారుల దౌర్జన్యాలు కొనసాగుతూనే ఉన్నాయి. భూమి ఆక్రమణలు, సామాజిక బహిష్కరణలు, అఘాయిత్యాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో సామాజిక న్యాయం సాధన కోసం బలమైన సంఘటిత ఉద్యమం అవసరం.దళిత బడ్జెట్ కేటాయింపులు పూర్తి స్థాయిలో ఖర్చు కావడం లేదు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం ఆపాలన్నారు.




# గాయత్రి పంప్ హౌస్ నుండి
# నీటి విడుదల



**జనోదయ, ఫిబ్రవరి 27, చొప్పదండి :**

చొప్పదండి నియోజకవర్గంలో సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు గాయత్రి పంప్ హౌస్‌ను ప్రారంభించి నీటిని విడుదల చేశారు. ఇటీవల సాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పంప్ హౌస్ ద్వారా విడుదలైన నీరు రామడుగు మండలంతో పాటు పరిసర గ్రామాల వ్యవసాయ భూములకు చేరి పంటల సాగుకు ఉపయోగపడనుంది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేస్తున్న రైతులకు ఈ నీటి విడుదలతో ఉపశమనం కలగనుంది. రైతులు నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు సూచించారు. స్థానిక రైతులు కూడా నీటి విడుదలపై సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో
# వార్డు సభ్యులకు అవగాహన

**జనోదయ : గంగాధర, ఫిబ్రవరి 27:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గంగాధర మండలంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 11 గ్రామాలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 98 మంది వార్డు సభ్యులు పాల్గొని శిక్షణ పొందారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ పనితీరు, వార్డు సభ్యుల హక్కులు, విధులు, బాధ్యతలపై అధికారుల ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు.గ్రామాభివృద్ధి పథకాల అమలు విధానం, నిధుల సక్రమ వినియోగం, గ్రామసభ నిర్వహణ పద్ధతులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వివరంగా చర్చించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు పారదర్శకతతో కూడిన పాలన అవసరమని సూచించారు.ఈ కార్య క్రమంలో ఎంపీడీఓ డి. రాము, ఎంపీ వో ప్రత్యూష పాల్గొని మార్గనిర్దేశం చేశారు. సూపరింటెండెంట్ జీవన్ రెడ్డి కార్యాలయ నిర్వహణపై వివరించారు. ట్రైనర్లుగా శేఖర్, జనార్దన్, శ్రీనివాస్, మహేష్ శిక్షణ అందించారు.



# శ్రమ దోపిడీకి
# వ్యతిరేకంగా ఉద్యమించాలి

**-కార్మికుల హక్కులను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వం**

**-ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) ఫిబ్రవరి 27**

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్లు సికెఎం హాస్పిటల్ లో శుక్రవారం ఆవిష్కరించిన ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అనంతరం రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు 28 ఫిబ్రవరి 2026న వరంగల్ జిల్లాలో జరుగు మహాసభలను విజయవంతం చేయాలని, ప్రభుత్వ హాస్పిటల్లలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ యాక్టివిటీ ల్యాబ్ కంప్యూటర్ కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని, పాలక వర్గాలు కార్పొరేట్ శక్తుల తొత్తుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సికెయం హాస్పటల్ అధ్య క్ష కార్యదర్శులు కల్లకోట్ల రాజు, నాగవెల్లి శంకర్ సంధ్య, లావణ్య, పద్మ, సుమతి, రజిత, సులోచన, శ్రీశైలం, కవిత, శ్రీను, అఖిల్, రాము, యశోద, దేవేందర్, అహల్య, శ్రీను, కల్పన, జ్యోతి, ఎలిషా, కొమ్మలు, త్రివేణి, స్వప్న, గిరి, సురేష్, ఎస్ లక్ష్మి, బి లక్ష్మి, సులోచన, జి కవిత, ఎలిషా, దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 27:**

పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పరీక్షల వేళ ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికా వద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,సిహెచ్ఓ కాకిరాల వెంకటేశ్వర్లు సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వార్షిక పరీక్షల సందర్భంగా మానసిక ఒత్తిడి తట్టుకునేందుకు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పెంపొందించు కోవాలన్నారు. బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, పటిష్టమైన మానసిక ఆరోగ్యానికి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహం అవసరమన్నారు. మానసిక ఒత్తిడికి కాకుండా దురలవాట్లకు దూరంగా ఉండాలని, మానసిక ఒత్తిడి కాకుండా శరీరం మనసు పనితీరు మెరుగుపడేలా తగిన సమయం కేటాయించు కోవాలని, సమతుల ఆహారం తీసుకుంటూ రోజుకు కనీసం 8 గంటల పాటు నిద్ర పోవాలన్నారు, సుదీర్ఘ సమయాన్ని చదువుకు కేటాయించకుండా, శరీరం చురుకుగా ఉండేందుకు వ్యాయామం చేయాలని, ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి మంచి అలవాట్లను చేసుకోవాలని కోరారు .అదే విధంగా చదువు పైన ఏకాగ్రత కేటాయించు కోవాలని, పాఠశాలల్లో, రెసిడెన్షియల్ కళాశాలలో పిల్లలకు సమతుల్య ఆహారము వేడి వేడి ఆహార పదార్థాలు అందించడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలకు ప్రిపేర్ కావాలని మానసిక ఒత్తిడికి లొంగరాదని వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులకు తగు చికిత్సలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఆరోగ్యాధికారి జయవంతరావు, ఆరోగ్య సిబ్బంది పద్మ, లలిత, సురేఖ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ,కలెక్టర్

**వివిధ విభాగాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**



**జనోదయ, హనుమకొండ, ఫిబ్రవరి 27:** వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనులపై ఎంజీఎం సూపరింటెండెంట్, ఎల్, అండ్ టీ, ఆర్,అండ్, బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీ, కలెక్టర్ లకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. 24 అంతస్తుల భవనంలోని వివిధ అంతస్తుల్లో జరుగుతున్న పనులను ఎంపీ, కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ సేవలు, బెడ్లకు ఆక్సిజన్ లైన్లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సెంట్రల్ ఏసీ, విద్యుత్ సరఫరా, నీటి పైప్‌లైన్ కనెక్షన్లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ బంకర్లు, ఓపీ, ఐపీ విభాగాలు, ఆపరేషన్ థియేటర్లు తదితర పనులను పరిశీలించారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్‌లోనే అందించాలనే లక్ష్యంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, త్వరలోనే వైద్య సేవలు ప్రారంభం కానున్నాయని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ హరీష్ చంద్ర రెడ్డి, ఆర్ ఎం ఓ డాక్టర్ రఘునాధస్వామి, డాక్టర్ మధుకర్ యాదవ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య సిబ్బంది మరింత మెరుగ్గా పనిచేయాలి

**- రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



**జనోదయ, గోదావరిఖని, ఫిబ్రవరి 27:**

స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దేశీదుకు పారిశుధ్య సిబ్బంది మరింత మెరుగ్గా పని చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య విభాగం సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సానిటేషన్ సిబ్బంది, వాహనాలు సక్రమంగా సద్వినియోగం చేసుకొని గృహస్థులు చెత్త బయట పడ వేయకముందే సేకరించాలని అన్నారు. రోజు విడిచి రోజు తప్పని సరిగా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని అన్నారు. మురుగు నీటి కాలువలను నిర్ణీత కాల వ్యవధిలో తప్పకుండా శుభ్రం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.రామన్, డి.ఇ. శాంతి స్వరూప్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్ , సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు సహకరించండి

**ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ**

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 27:**



సింగరేణి యాజమాన్యం ఏరియాకు నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సహకరించాలని యూనియన్ నాయకులను ఏరియా జి ఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఏరియా జి ఎం అధ్యక్షతన కార్మికుల పలు సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీ యూసీ) తో 15వ ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏరియా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో, ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి సైతం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా గడిచిన స్ట్రక్చరల్ సమావేశాలలో జరిగిన పనుల పురోగతిని చర్చించారు. గుర్తింపు సంఘ నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిఎం స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, ఏరియా ఎస్ఓటు జిఎం జివిఎల్ ప్రసాద్, డిజిఎం పర్సనల్ అశోక్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డిజిఎం ఈ అండ్ ఎం ఎం సురేష్, వర్క్ షాప్ డిజిఎం ఈ అండ్ ఎం దూప్ సింగ్, సివిల్ ఎస్ఈ శ్రీధర్, ఏరియా క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, డివైపిఎం సందీప్, ఏరియా ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సుభాష్ చిత్రపటానికి పూలమాల

**పార్లమెంటు సభ్యులు గోడం నగేష్**



**జనోదయ, ఉమ్మడి ఆదిలాబాద్:**

ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఆదిలాబాద్ జిల్లా పట్టణంలోని విద్యానగర్ కాలానికి చెందిన రిటైర్డ్ ఎస్ఐ కోస్మేట్ భూమిరెడ్డి కుమారుడు సుభాష్ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు మాజీ రైల్వే బోర్డు నెంబర్ జి.వి రమణ మాజీ జెడ్పిటిసి కొత్త శంకర్ మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు**

# సి.ఎస్. సౌందరరాజన్ కన్నుమూత



**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఉన్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ మేనేజంగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సౌందర రాజన్ శుక్రవారం పరమపదించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్‌గా పదవీ విరమణ పొందిన తరువాత ఆలయంలో ఉంటూ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ఆయన చిలు కూరు బాలాజీ ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. వీసాల దేవుడిగా నామకరణం వచ్చే విధంగా కృషి చేశారు.




**ఇది ప్రభుత్వం కాదు..**

# రియల్ ఎస్టేట్ కంపెనీ

**వాళ్లు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు : కేటీఆర్**



**ఖమ్మం:** ఖమ్మం జిల్లాలోని భూదాన్ భూముల్లో ఇండ్లపైకి బుల్డోజర్లు పంపించి కూల్చివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వెయ్యి కోట్ల రూపాయలను గాంధీ కుటుంబానికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి ప్రామిస్ చేశాడని.. అందుకే పేదల ఇళ్లు కూల్చి, భూములు అమ్మి డబ్బులు రెడీ చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. పేదల ఇండ్లు కూలగొడుతూ.. హైదరాబాద్‌లో తన రెండో ప్యాలెస్ కట్టుకుంటున్నాడని విమర్శించారు. పేదల ఇండ్లు పెకిలించి వేస్తూ.. మరో పక్క తన కోటకు గోడలు కట్టడానికే కేవలం తొమ్మిది కోట్లు ఖర్చు చేస్తున్నాడని ముఖ్యమంత్రిపై కేటీఆర్ మండిపడ్డారు. భట్టి విక్రమార్క మూడో ఇంటిని కట్టుకుంటున్నాడని.. పొంగులేటి పదో కంపెనీ పెట్టి కమీషన్లు వెనకేసుకుంటున్నాని విమర్శించారు. పేదల జీవితాలను మాత్రం రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వం కాదు, రియల్ ఎస్టేట్ కంపెనీ.. వీళ్ళు మంత్రులు కాదు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అని విమర్శించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మైనారిటీలకు పెద్దపీట

**- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్**

**జనోదయ, గోదావరిఖని, ఫిబ్రవరి 27:**

మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం తరపున అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. మేయర్ మహంకాళి స్వామి అధ్యక్షతన రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ పర్వదినం రోజు చేయవలసిన ఏర్పాట్లపై వివిధ విభాగాల అధికారులు , మజీద్ కమిటీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మజీద్,ఈద్గాల వద్ద రంజాన్ సందర్భంగా సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ తదితర సంస్థల సహకారం తో రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి రామగుండం , ఎన్ టి పి సి , గోదావరి ఖని , ఎయిట్ ఇంక్లైన్ కాలనీ ఏరియాలలో ఉన్న అన్ని ఈద్గా లు ,మజీద్ ల వద్ద అభివృద్ధి పనులతో పాటు ఫంక్షన్ హాల్స్ నిర్మాణం , కబ్రస్తాన్‌లలో వసతులు ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రతి మజీద్ , ఈద్గా వద్ద రంజాన్ పురస్కరించుకొని టెంట్లు , కార్పెట్లు , మంచి నీళ్ళు , జెనరేటర్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇంకా అవసరమైన వసతుల గురించి దృష్టికి తీసుకువస్తే వెంటనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత ఏడాది రూ 12.50 లక్షల వ్యయంతో రంజాన్ ఏర్పాట్లు చేయగా ఈ దఫా రూ 14.20 లక్షలతో రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. అలాగే సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థల సహకారం కూడా తీసుకొని వారి ప్రభావిత ప్రాంతాలలోని మజీద్‌లు , ఈద్గాల వద్ద ఇంకా అవసరమైన అన్నిఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో మత పెద్దలు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నీటని పరిష్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు. అలాగే మైనరిటీ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలని రామగుండం శాసన సభ్యులు ఎం .ఎస్. రాజ్ ఠాకూర్ అసెంబ్లీలో చేసిన సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ కింద ఇ స్కూటర్ అనే పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. ఇ స్కూటర్ విలువ రూ 1, 50,000/- కాగా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న నిరుద్యోగ మైనారిటీ యువకులు లబ్దిదారు వాటా రూ.30, 000/- చెల్లిస్తే మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ 1,20,000 /- భరిస్తుందని అన్నారు. ఆన్ లైన్ "టి



జి ఓ బి ఎం ఎం ఎస్ " వెబ్ సైట్ లో మార్చి ఒకటవ తేదీ లోపు ధరఖాస్తు చేసుకొని పత్రాలు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మెప్మా విభాగంలో సమర్పించాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని "ఇ స్కూటర్"ను ఓలా , రాపిడో , ఊబర్ వంటి సంస్థలతో అను సంధానం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, సింగరేణి ఆర్ జి -1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , అధికారులు చంద్ర శేఖర్, వీ రారెడ్డి, వరప్రసాద్, ఎన్ టి పీ సి అధికారి సూర్య నారాయణ , జెన్ కో ఎస్ ఇ శంకరయ్య , ఎ డి ఇ ఆయాజ్ బాషా, ఆర్ ఎఫ్ సి ఎల్ సీనియర్ మేనేజర్ వెంకట రెడ్డి , వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి , కార్పొరేటర్‌లు ముస్తాఫా, షేక్ బాబు మియా , పాటు ఇస్లాం మత పెద్దలు ఆసిఫ్ పాషా, సర్దార్,అబ్దుల్ రవూఫ్, త య్యబ్ అస్లాం,ఆరీఫ్ బాబా, మీర్ జాకీర్ ఆలీ,రియాజుద్దీన్,నజీర్,ఫజలుద్దీన్, గౌస్,గఫూర్,ఫజల్ బేగ్‌పాల్గొన్నారు.

# ఉద్యోగుల బిల్లులకు 745 కోట్లు విడుదల

**పంచాయతీలకు రూ.389 కోట్లు..**
**నిధులు విడుదల చేసిన ఆర్థిక శాఖ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 :** ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఫిబ్రవరి నెలకు సంబంధించి రూ.745 కోట్లను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లులను క్లియర్ చేయడా నికి ప్రతి నెలా రూ.700 కోట్ల నిధులను విడుదల చేస్తామని ప్రభు త్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఫిబ్ర వరి నెలకుగాను రూ.745 కోట్లను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక శాఖను ఆదేశించారు. దీంతో ఆర్థిక శాఖ శుక్రవారం ఈ నిధులను విడుదల చేసింది. జూన్ నెలా ఖరులో రూ.183 కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం... ఆ తర్వాతి నెల నుంచి ప్రతి నెలా వరుసగా కనిష్ఠంగా రూ.700 కోట్లను విడు దల చేస్తూ వస్తోంది. ఇందులో రిటైర్డు ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీతో పాటు జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, ఆర్జిత సెలవుల నగదీకరణ, బీమా అడ్వాన్సులకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి. కాగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఆర్థిక శాఖ రూ.389 కోట్లను విడుదల చేసింది. వీటితో పంచాయతీలు చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు క్లియర్ కానున్నాయి.

# మియాపూర్ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

**-ముగ్గురు అరెస్ట్, విదేశీ కరెన్సీ స్వాధీనం**

**శేరిలింగంపల్లి : జనోదయ**

మియాపూర్‌లో తాళాలు విరగొట్టి దొంగతనాలు చేసే వారిని పట్టుకున్న పోలీసులు కేసును త్వరితగతిన ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు బాల నేరస్థులు (సిసిఎల్-1, సిసి ఎల్-2)తో పాటు ఒక ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఫిర్యాదుదారు, పరవథం శ్రీనివాసులు రెడ్డి (54), ప్రైవేట్ ఉద్యోగి, మియాపూర్‌లోని బీకే ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్నారు. ఫిబ్రవరి 22న కార్యాలయ పనిమీద మెదక్‌కు వెళ్లగా, 25వ తేదీ ఉదయం తన ఇంటి తాళం పగులగొట్టి లోపల ఉన్న వస్తువులు చిందరవందరగా ఉన్నాయని పొరుగువారు సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంటికి చేరుకుని పరిశీలించగా, తాళం విరగ్గొట్టి ఇంట్లోని బట్టలు, విదేశీ కరెన్సీ దొంగిలించినట్టు గుర్తించారు. దొంగిలించబడిన విదేశీ కరెన్సీ వివరాలు ఇలా ఉన్నాయి: యుఎస్డి 800, మలేషియా రింగిట్ 680, వెస్ట్ ఆఫ్రికా ఘానా కరెన్సీ 1600, థాయ్ బాత్ 200, సింగపూర్ డాలర్లు 150, కొంతమంది బట్టలు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, 2026 ఫిబ్రవరి 27 న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరు బాల నేరస్థులను జువెనైల్ కోర్టులో హాజరు పరచగా, ప్రధాన నిందితుడిని కూకట్‌పల్లి 8వ అదనపు న్యాయ




మూర్తి ముందు హాజరు పరిచారు. నిందితుల వద్ద నుంచి ఘానా కరెన్సీ 600, యుఎస్డి 400, సింగపూర్ కరెన్సీ 20, ఒక యాక్టివా స్కూటీ, ఒక ఇన్ఫినిక్స్ మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీసులు వెంటనే స్పందించి కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను నివారించగలం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**
**-ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ)**

డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' రెండవ విడతలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ములుగు రోడ్డులోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక రిజినయన్ ఐ హస్పటల్, శరత్ ఐ హస్పటల్, కీర్తి హస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు నాలుగు వందలకుపై ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించుకోగా, మూడు వందలకుపై డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేయడం జరిిింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి 'అరైవ్ అలైవ్' ప్రారంభించడం జరిగిందని రోడ్డు నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమని, ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందని, ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమని అదే విధంగా కంటి చూపు బాగుంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను గుర్తించడం ద్వారా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసిపిలు సత్యనారయణ, నర్సింహరావు, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సుజాత, సీతారెడ్డి, వెంకన్న, మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకార్, డాక్టర్లు శ్రీదేవి, డా దిలిప్, రంజన్ కుమార్ వారి సిబ్బంది మరియు అంజనీపుత్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు మంద శ్రీధర్ రెడ్డి, సంఘర బోయిన రాజ్ కుమార్ మరియు వరంగల్ నగరంలోని వివిధ అడ్డాల నాయకులు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.







# ఢిల్లీ లిక్కర్ కేసు

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

# కేజ్రీవాల్‌కు క్లీన్ చిట్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీ కేసు మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా మరో 21 మంది నిందితులకు రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారంనాడు క్లీన్ చిట్ ఇచ్చింది. కేసు నుంచి వారిని విముక్తులను చేసింది. అయితే దీనిపై వెంటనే సీబీఐ చర్యలకు దిగింది. దిగువ కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేసింది. తక్షణం పిటిషన్‌పై విచారణ జరపాలని కోర్టును కోరింది. ఈ కేసులో రౌస్ ఎవెన్యూ కోర్టు శుక్రవారంనాడు కీలక తీర్పు ఇచ్చింది. సీబీఐ చార్జిషీటులో మెరిట్ లేదని పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి సిసోడియా తదితరులకు క్లీన్‌చిట్ ఇచ్చింది. వీరు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. కేసు నుంచి నిందితులకు విముక్తి కల్పించింది. సత్యం సాధించిన చారిత్రక విజయంగా ఈ తీర్పును 'ఆప్' అభివర్ణించింది. తీర్పు అనంతరం భావోద్వేగానికి గురైన అరవింద్ కేజ్రీవాల్.. ఆప్‌ను అంతం చేసేందుకు తప్పుడు మద్యం కుంభకోణం పేరుతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా కుట్ర పన్నారని, తన ప్రతిష్టపై దాడి చేశారని ఆరోపించారు. ఢిల్లీలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రధానమంత్రికి సవాలు విసిరారు. పదికి పైగా సీట్లను బీజేపీ గెలిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు.

- కవితతో సహా 23 మంది నిందితులను విముక్తులను చేసిన రౌస్ అవెన్యూ కోర్టు
- దిగువ కోర్టు తీర్పుపై హైకోర్టులో సీబీఐ పిటిషన్
- మోదీ, హోం మంత్రి అమిత్‌షా కుట్ర
- ఢిల్లీలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి
- పదికి పైగా సీట్లను బీజేపీ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సవాల్




## కవిత నిర్దోషి
## ఢిల్లీ మద్యం కేసులో సీబీఐ ప్రత్యేక కోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఐదున్నర నెలలపాటు తిహాడ్ జైలులో ఉన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత పూర్తిగా నిర్దోషి అని రౌస్ అవెన్యూలోని సీబీఐ ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. ఈ మద్యం కుంభకోణంలో నిందితులైన వారిని కవితతో సహా సౌత్ గ్రూపుగా సీబీఐ అభివర్ణించడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. సౌత్ గ్రూపునకు చెందిన కొందరు మద్యం వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేందుకే విధానాన్ని రూపొందించారన్న ఆరోపణల్లో పసలేదని పేర్కొంది.

## కొత్త పార్టీ పెట్టే సమయంలో దేవుడి ఆశీర్వాదంలా తీర్పు

### బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేస్తారా?
### ఎన్నికల్లో పార్టీ ఓడింది అహంకారం వల్లే

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేస్తారా ? అంటూ తన సోదరుడు కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ శ్రేణులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. అహంకారం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని, ఈ విషయాన్ని పార్టీ సమావేశాల్లో చర్చించలేదా ? అంటూ ఆమె ప్రశ్నించారు. మద్యం కుంభకోణం కేసులో కోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. తాను రెండు నెలల్లో కొత్తపార్టీ పెట్టబోతున్నానని, ఈ సమయంలో కోర్టు ఇచ్చిన సానుకూల తీర్పును దేవుడి ఆశీర్వాదంగా భావిస్తున్నానని కవిత తెలిపారు. మద్యం కుంభకోణం కేసు అక్రమంగా పెట్టారనే విషయాన్ని నిర్ధారిస్తూ. కేసును పూర్తిగా పక్కనపెడుతూ కోర్టు అందరినీ నిర్దోషులుగా విడుదల చేసిందని అన్నారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థపై తాము పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడిందని కవిత తెలిపారు. దేశంలో జరుగుతున్న రాజకీయ ప్రతీకార చర్యల్లో భాగంగా పెట్టిన ఈ కేసులో నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తానని తాను ముందు నుంచి చెబుతున్నట్టుగానే కోర్టు తీర్పు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసు పెట్టిన సందర్భంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచిన జాగృతి నాయకులు, కార్యకర్తలకు కవిత ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. తాను కారాగారంలో ఉన్న సమయంలో తన పిల్లలకు అండగా నిలిచిన తన తల్లిదండ్రులు, అత్తమామలు, తన భర్త అనిల్‌కు కూడా కవిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేసు వల్ల తన భర్త, పిల్లలు అయిదున్నర నెలలు నరకయాతన అనుభవించారని, అది వారిని మంచి మనుషులుగా తయారు చేసిందన్నారు.

### ఆకాశం కూలినా సరే
# న్యాయం జరగాలి

**తీర్పులో రౌజ్ ఎవెన్యూ కోర్టు స్పెషల్ జడ్జి కీలక వ్యాఖ్యలు**

మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్ తదితరులను నిర్దోషులుగా పేర్కొంటూ ఇచ్చిన 598 పేజీల సుదీర్ఘ తీర్పులో రౌజ్ ఎవెన్యూ కోర్టు స్పెషల్ జడ్జి జితేంద్ర సింగ్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ తీర్పు రాస్తున్నప్పుడు.. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ చెప్పిన 'అన్యాయం ఎక్కడ జరిగినా.. అది అన్నిచోట్లా న్యాయానికి ముప్పు' అనే మాటలను.. 'ఆకాశం కూలిపోయినా సరే న్యాయం జరగాలి' అనే సూత్రాన్ని గుర్తు చేసుకుంటున్నాను. న్యాయవ్యవస్థ పని ఒక అనుకూలమైన ఫలితాన్ని ఇవ్వడం లేదా ఒక వర్గం చెప్పే కథనాన్ని సమర్థించడం కాదు, చట్టబద్ధమైన పాలనను కాపాడటం. ఈ ఆదర్శాలకు కట్టుబడి ఉన్నప్పుడే న్యాయవ్యవస్థపై పౌరుల నమ్మకం నిలుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఆయన తీర్పులోని కొన్ని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..కచ్చితమైన, అత్యంత శ్రమతో కూడిన విచారణ అనంతరం, రెండు నెలలకు పైగా సమయం వెచ్చించి.. అపారమైన డాక్యుమెంటరీ సమాచారాన్ని, దాదాపు మూడు వందల మంది ప్రాసిక్యూషన్ సాక్షుల వాంగ్మూలాలను సమగ్రంగా పరిశీలించిన మీదట.. ఈ కేసులో కనీస ప్రాథమిక (ప్రైమాఫేసీ) అనుమానం కూడా కనిపించడం లేదని ఈ కోర్టు నిస్సందేహంగా భావిస్తోంది. అంతేకాదు.. నేర చట్ట సూత్రాల ప్రకారం విచారణను ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన 'తీవ్రమైన అనుమానం' అసలే లేదని భావిస్తోంది. సీబీఐ ప్రతిపాదించిన ఈ ఎక్సైజ్ పాలసీ కేసు, న్యాయపరమైన పరిశీలనను తట్టుకోలేకపో యింది. పూర్తిగా విశ్వసనీయతను కోల్పోయింది. చట్టబద్ధంగా ఆమోదయోగ్యమైన ఆధారాలు ఉంటేనే అభియోగాలు మోపాలి తప్ప.. ఊహలు లేదా దర్యాప్తు సంస్థల కల్పనలపై ఆధారపడి ఆ పని చేయకూడదని సాక్ష్యాధారాల చట్టం చెబుతోంది. ఈ గీటురాయి ఆధారంగా రికార్డుల్లో ఉన్న సమాచారాన్ని పరీక్షిస్తే.. ప్రాసిక్యూషన్ ఈ కేసును ప్రాథమికంగా కూడా నిరూపించలేకపోయింది. నిశితంగా పరిశీలిస్తే ఈ కేసు ఎటువంటి ఆమోదయోగ్యమైన సాక్ష్యాధారాలూ లేని.. కేవలం ఊహాగానాలు, అనుమానాలపై ఆధారపడి నిర్మించిన ఒక అభూతకల్పన అని వెల్లడైంది. సాక్ష్యాధారాలను, పత్రాలను సరిగ్గా అర్థం చేసుకోవడంలో, వాటి నుండి చట్టబద్ధమైన ముగింపులను రాబట్టడంలో దర్యాప్తు సంస్థ ప్రాథమిక వైఫల్యం కనిపిస్తోంది. ఫలితంగా, కేసు చట్ట పరంగా బలహీనమైనదిగా, నిలకడలేనిదిగా, చట్ట ప్రకారం ముందుకు కొనసాగడానికి అనర్హమైనదిగా మారింది. ప్రాసిక్యూషన్ అంత బలంగా నొక్కిచెప్పిన ఈ భారీ కుట్ర సిద్ధాంతం.. సాక్ష్యాల ఆధారంగా పరిశీలించినప్పుడు పూర్తిగా (పేకమేడలా) కుప్ప కూలి పోయింది. రికార్డులను సమగ్రంగా అంచనా వేసినప్పుడు దర్యాప్తు తీరు ఎలా అనిపిం చిందంటే.. సంబంధం లేని విడివిడి అంశాలను కలిపి కుట్టి, చట్టబద్ధమైన ఆధారాలు లేని ఒక భారీ, సంక్లిష్టమైన కుట్ర అనే భ్రమను కల్పించే ప్రయత్నం జరిగినట్లు కనిపిస్తోంది. ఎక్సైజ్ విధానం రూపకల్పన/అమలుతో సంబంధం ఉన్న ప్రతి వ్యక్తినీ ఇందులో ఇరికించడం ద్వారా.. బలహీనమైన కథనానికి విశ్వసనీయతను, లోతును ఆపాదించేలా ముందుగానే నిర్ణయించిన మార్గంలో దర్యాప్తు సాగినట్లు కనిపిస్తోంది. ఈ ఆరోపణలను గోవా అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టి, నేరపూరిత ఆదాయాన్ని మళ్లించి నట్లు చూపేప్రయత్నం, చట్టబద్ధమైన ఆధారాల కంటే ఎక్కువగా ఊహలు, అంచనాలపైనే ఆధారపడింది. ప్రైవేట్ వ్యక్తులకు లేదా సోకాల్డ్ 'సౌత్ గ్రూప్'కి అక్రమంగా, చట్టవిరుద్ధమైన ప్రయోజనాన్ని చేకూర్చడానికే ఢిల్లీ ఎక్సైజ్ విధానాన్ని మార్చారని, తారుమారు చేశారని లేదా కుట్రపూరితంగా రూపొందించారని కనీసం ప్రాథమికంగా సూచించే ఏ ఒక్క ఆధారాన్నీ ప్రాసిక్యూషన్ సమర్పించలేకపో యింది. దీనికి విరు ద్ధంగా.. అప్పటి రికార్డులను పరిశీలిస్తే.. సంబంధిత వాటాదా రులతో సంప్రదింపులు జరిపి, లోతైన చర్చల తర్వాత, చట్టం నిర్దేశించిన విధానానికి కట్టుబడి ఈ విధానాన్ని రూపొందించినట్టు స్పష్టంగా తెలుస్తోంది. లెఫ్టినెంట్ గవర్నర్ నుండి సూచనలు తీసుకో వాలనే చట్టబద్ధమైన లేదా రాజ్యాంగపరమైన నిబంధన ఏదీ లేనప్పటికీ, ఫైల్‌లోని నోటింగ్స్‌ను చూస్తే అటువంటి సూచనలను కోరి, వాటిని పరిశీలించి, పాలసీలో చేర్చినట్టు నిస్సందేహంగా అర్థమవుతోంది. ఇలా చర్చలు, సంస్థాగత పరిశీలన అనంతరం.. నిబంధనల ప్రకారం విధాన రూపకల్పన జరిగిందని తేలినప్పుడు, దాని అమలుకు నేరపూరిత ఉద్దేశాన్ని ఆపాదించే ఏ ప్రయత్నమైనా పూర్తి గా నిలకడలేనిది అవుతుంది. అప్రూవర్ ఇచ్చే వాంగ్మూలం సహజంగానే అనుమా నాస్పదమైనదని, దానిని చాలా జాగ్రత్తగా స్వీకరించాలనేది నేర చట్టశాస్త్రంలో స్థిరపడిన సూత్రం. అయినప్పటికీ, ప్రస్తుత కేసులో దర్యాప్తు సంస్థ అనుసరించిన విధానం ఈ నియమానికి విరుద్ధంగా ఉంది. అప్రూవర్ వాంగ్మూలాలను తిరుగులేని సత్యాలుగా భావించి, వాటిని ఎటువంటి విమర్శనాత్మక పరిశీలన లేకుండా ప్రాసిక్యూషన్ కేసుకి వెన్నెముకగా మార్చారు. సాధారణంగా, దర్యాప్తు విచక్షణను తప్పుబట్టేలా ఉండే వ్యాఖ్యలు చేయ డానికి కోర్టులు వెనుకాడ తాయి. అయితే, కొన్ని సందర్భాల్లో లోపాలు ఎంత ప్రాథ మికంగా ఉంటాయంటే.. అలాంటి సందర్భాల్లో న్యాయస్థానాలు మౌనంగా ఉండడం విధి నిర్వహణ నుండి తప్పుకోవడమే అవుతుంది. అధికార వినియోగం చట్టపరమైన రక్షణలను నీరుగార్చి, నేర చట్టశాస్త్ర ప్రాథమిక సూత్రాలను దెబ్బతీస్తున్నప్పుడు, కోర్టు మూగ ప్రేక్షక పాత్ర వహించలేదు.

# చెన్నూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

### రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 27:**

జిల్లాలోని చెన్నూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో సమన్వయంతో పని చేసి, మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కార్మిక మైనింగ్ ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్, పెద్దింటి పద్మ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా చెన్నూరు నియోజకవర్గంలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తండ్రి గోనె పోషం ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నూరు పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఒడ్డి కిరణ్ కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. అదేవిధంగా చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుద్దాల గ్రామ సర్పంచ్ డొంగరి స్వప్న ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మందికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, ముందుగా చెన్నూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించి, మున్సిపాలిటీలో తమకు బాధ్యతలు అప్పగించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిలర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. చెన్నూరు మున్సిపాలిటీలో సుమారు 50 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనేక వార్డుల్లో బోర్ వెల్స్, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమృత్ 2.0 పథకం కింద ఇంటింటికి తాగునీరు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరిట నిధులను దుర్వినియోగం చేసిందని విమర్శించారు. చెన్నూరు పట్టణ ప్రజలకు గోదావరి నుంచి శుద్ధ జలాల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. త్వరలో పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు సైతం చేపడతామన్నారు. పట్టణంలోని కుల సంఘాల భవనాల నిర్మాణానికి ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు. మరో ఆరు నెలల్లో గోదావరి ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మారెమ్మవాడలో రహదారి సమస్యను పరిష్కరించామని గుర్తుచేశారు. మున్సిపాలిటీలో 100 కొత్త ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చలు జరిపినట్లు తెలిపారు. దేవులవాడ, బబ్బేరు, చెలుక గ్రామాల రైతులకు సుమారు 18 కోట్ల రూపాయల పరిహారం మంజూరు చేసి, పంపిణీ చేసినట్లు వివరించారు. మే నెలలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. కోటి ఇరవై లక్షల రూపాయలతో శ్మశానవాటిక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాతనపల్లి సంఘటనపై మంత్రి వివేక్ స్పందిస్తూ తాను ఎప్పుడూ దాడులను ప్రోత్సహించలేదని స్పష్టం చేశారు. గడచిన రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎవరిని అకారణంగా అరెస్టు చేసింది లేదన్నారు. క్యాతనపల్లి చైర్ పర్సన్ ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు తమపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ రాళ్ల దాడిలో ఒక కానిస్టేబుల్ కు, ఒక కాంగ్రెస్ కార్యకర్తకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా జరిపించామన్నారు. శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెళ్తున్న తమపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన అనుచరులతో కలిసి రాళ్లు ట్రాఫిక్ కోన్ లతో దాడి చేశారని ఆరోపించారు. గతంలో భూకబ్జాలు, దందాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం మందమర్రి పట్టణంలో బిఆర్ఎస్ రాళ్ల దాడిలో గాయపడిన కాంగ్రెస్ నేత జావిద్ ఖాన్ ను అతని ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతంరం మండలంలోని పులిమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు నీలయ్య నివా సంలో నూతన వధూవరులు ఇందు - సాయి కిషోర్ నాయక్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

